## పోరాట యోధుడికి నివాళి



ఇంద్రవెల్లి: కుమ్రం భీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, ఆదివాసీ గిరిజనులు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 28 : మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో శనివారం కుమ్రం భీం వర్ధంతి నిర్వహించారు. ముందుగా ర్యాలీ తీసి కుమ్రం భీం జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ గిరిజనులు, నాయకులు కుమ్రం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోరెంగా గాంధారి, నాయకులు మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, ఆర్కా ఖమ్ము, మెస్రం నాగ్‌నాథ్, కోట్నాక్ బారిక్‌రావ్, గోద్రు, చాహకటి నాగోరావ్, జుగ్నాక్ భరత్, సుంకట్‌రావ్, సోయం రాందాస్, ముకాడే ఉత్తమ్, మెస్రం దేవ్‌రావ్ పాల్గొన్నారు.



ఉట్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్, అక్టోబర్ 28: కుమ్రం భీం మహా నాయకుడని రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గుస్సాడీగుట్టలో కుమ్రం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌రావ్, అర్క ఓమేశ్, మెస్రం ఆనంద్‌రావ్, గంగారాం, ఆత్రం రాజు, ఆత్రం దత్తాత్రేయ, కుడ్మెత సుభాష్, మర్ప శంభు, మెస్రం మాధవ్‌రావ్, మడావి కేశవ్, దావులే జనార్దన్, అంబాజీరావ్, బాదిరావ్, లింగు, శ్రీకాంత్, జంగు, దత్తు పాల్గొన్నారు

# రూ.5 వేల కోట్లతో ఆదిలాబాద్ అభివృద్ధి

- ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28 : కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. రూ.5250 కోట్లతో ఆదిలాబాద్‌లో అభివృద్ధి జరిగిందన్నారు. గత పాలకులు ఇంత అభివృద్ధి చేయలేదన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ రావాలని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ఎంతగానో కృషి చేసిందని అన్నారు. తెలంగాణ వచ్చాకే రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధికి వేల కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. ఆదిలాబాద్, బోథ్ నియోజవర్గాల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని, మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

### ఆదిలాబాద్‌లో భారీ బైక్ ర్యాలీ

జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ తీశారు. 15 వేల బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. మావల నలంద కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం నుంచి బైక్ ర్యాలీని ఎమ్మెల్యే జోగు రామన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ఎమ్మెల్యే బైక్ నడిపారు. జై బీఆర్ఎస్, జై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. పట్టణంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీ కొనసాగింది.

### తెలంగాణ వచ్చాకే అభివృద్ధి

- స్వామిగౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్



బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. నేడు ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందుతుందంటే అది మంత్రి హరీశ్‌రావు చలవేనన్నారు. నాడు రాష్ట్రం ఎంత దగాకు గురైందని ప్రత్యేక రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జోగు రామన్నను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు.

### అభివృద్ధి కోసం కారు గుర్తుకే ఓటేయ్యాలి

- గొడం నగేశ్, మాజీ ఎంపీ



రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి జరిగిందని మరింత ప్రగతి కోసం కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎంపీ నగేష్ కోరారు. ఆదిలాబాద్ సభలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ రైతాంగానికి, అన్ని వర్గాలకు అవసరమైన పథకాలు అందించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా హామీలను నెరవేరుస్తారని పేర్కొన్నారు.

### మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

ఆదిలాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. అనంతరం పలువురు నాయకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నేతలు

జైనథ్, అక్టోబర్ 28 : ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు జైనథ్ మండల నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలు ఇతర వాహనాల్లో తరలివెళ్లారు. గ్రామగ్రామాన బైక్ ర్యాలీతో పాటు ఆటోల్లో జనాన్ని తరలించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న నేతృత్వంలో మళ్లీ ఐదో సారిగా ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఎస్ లింగారెడ్డితో పాటు భోరజ్, సాత్నాల మండలాల ముఖ్య నేతలు ఊశన్న, దేవన్న ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో ప్రజలను తరలించారు.



జైనథ్ : దీపాయిగూడ నుంచి బైక్ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



బేల : సభకు బయలుదేరిన పాటన్ గ్రామ మహిళలు

బేల, అక్టోబర్ 28 : ఆదిలాబాద్‌లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు బేల మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు, మహిళలు, బైక్‌లు, వాహనాల్లో తరలివెళ్లారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంభీర్‌ఠాక్రే, మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు జక్కుల మధుకర్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , నాయకులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఖర్చుల వివరాలు నమోదు చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28 : జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్ శాసన సభ నియోజకవర్గాల్లో జరగనున్న ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థుల వ్యయ ఖర్చుల వివరాలు సంబంధిత బృందాలు క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీం, వీడియో సర్వేలెన్స్ టీంల సభ్యులు, నోడల్ అధికారులతో ఎన్నికల విధులు, నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోల వంటి వాటికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, వాటిని వీడియో సర్వేలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి, వీడియో పరిశీలన సభ్యులు పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందజేయాలని అన్నారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని, అనంతరం పూర్తి వివరాలను వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులకు అందజేయాలన్నారు. ప్రజలు నగదు, ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లినట్లయితే సరైన ఆధార పత్రాలు చూపించాలని, అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం ఎన్నికల పరిశీలన బృందాలు విధులు నిర్వహించాలని సూచించారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిశీలించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖుష్బుగుప్తా, శ్యామలాదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, రిటర్నింగ్ అధికారి స్రవంతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ జూడో డే వేడుకలు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28 : జూడో పితామహుడు డాక్టర్ జిగారో కనో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వరల్డ్ జూడో డే వేడుకలు ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా జూడో క్రీడా ప్రాముఖ్యతను వివరించారు. డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు ఈ సంవత్సరం జాతీయ స్థాయి వేదికల్లో రాణించిన జూడో క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ వజ్రమల, క్రీడా శిక్షకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి హరీశ్‌రావును కలిసిన జడ్పీటీసీ

జైనథ్, అక్టోబర్ 28: ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు శనివారం హాజరైన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును జడ్పీటీసీ దంపతులు తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డితో పాటు జిల్లా మహిళా నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్సెట్టి గోవర్దన్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఎస్ లింగారెడ్డి, మహిళా నాయకులు పాల్గొన్నారు.